LV Prasad Eye Institute

So that all may see

పత్రికా ప్రకటన

# దృష్టి పునరావాస సేవలకు నేషనల్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ చే ఎల్విపిఇఐ 'అత్యుత్తమ సంస్థ'గా శ్రేణీకరణ

*ఆర్టిస్ట్స్ యునైటెడ్ – దృష్టి లేమిగలవారి మద్దతుకొరకు ఒక ప్రత్యేక వర్చువల్ కార్యక్రమం*

**హైదరాబాద్: డిసెంబర్ 29, 2020:** ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని **దృష్టి పునరావాస కేంద్రం** దృష్టి లేమిగల వ్యక్తులకు తమ సేవలకుగాను అత్యుత్తమ సంస్థ శ్రేణిలో **నేషనల్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్** ప్రతిష్ఠాత్మక **సరోజిని త్రిలోక్ నాథ్ జాతీయ పురస్కారాన్ని** అందుకున్నది. ఒక వర్చువల్ పురస్కార వేడుకలో ఎల్విపిఇఐ-దృష్టి పునరావాస కేంద్రం అధిపతి డా బ్యూలా క్రిస్టీకి ఈ పురస్కారాన్ని బహూకరించారు.

"ప్రపంచంలో తమ సేవలలో భాగంగా దృష్టి పునరావాస సేవలను ఇస్తున్న కొద్ది నేత్ర సంరక్షణా కేంద్రాలలో ఎల్విపిఇఐ ఒకటి. గత 30 సంవత్సరాల కాలంలో ఎల్విపిఇఐ 200,000కు పైగా దృష్టి మాంద్యం మరియు అంధత్వం ఉన్నవారికి విజయవంతంగా పునరావాసం కల్పించింది. మా వివిధ సంస్థ ఆధారిత మరియు సమాజ ఆధారిత మార్గాలద్వారా చికిత్స చేయలేని దృష్టి హాని ఉన్నవారు స్వతంత్రంగా, గౌరవప్రదమైన జీవితం గడిపడంలో సహాయపడటానికి సాధికారత సాధించడం మా లక్ష్యం. పిల్లలకు త్వరిత జోక్యం సేవలనుంచి చలనతకొరకు దృష్టి మాంద్య పరికరాలను సూచించడం, వయోజనులకు సాంకేతికత మరియు వృత్తి శిక్షణవరకూ ప్రతి వయస్సువారికీ సంరక్షణలోని ప్రతి అంశాన్నీ కవర్ చేస్తూ విస్తృత పరిధి సేవలను సంస్థ ఇస్తున్నది. తమ సమయం, ప్రతిభ మరియు సంపదపరంగా మా కృషిలో విస్తృతంగా సహకరించిన అంకితభావంగల స్వచ్ఛంద కార్యకర్తలను కలిగుండటంకూడా మాకు విశేషం. మా స్వచ్ఛంద కార్యకర్తలు వివిధ వయసులు మరియు వివిధ రంగాలకు చెందినవారు.

**జీవనాధార నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం** దృష్టి కోల్పోయినవారు మరియు వారి కుటుంబ సభ్యులకు ఒక ప్రత్యేక లేదా బహుళ వ్యాపారాలలో శిక్షణనిచ్చే ఒక ముఖ్యమైన ప్రణాళిక. వారి వ్యాపారాల స్థాయిని పెంచడంలో అవసరమైన మద్దతునుకూడా సంస్థ అందజేస్తున్నది. ఈ కార్యక్రమాలలో అభివృద్ధిచేసిన ఉత్పాదనలు వినియోగ ఆధారితమైనవి. వీటిలో బట్ట మరియు నార సంచులు, కాన్ఫరెన్స్ ఫైల్స్, చిన్న సంచులు, పళ్ళ బుట్టలు, లాప్టాప్ బ్యాగులు, కొవ్వొత్తులు, కాగితపు సంచులు, ఆభరణాలు మరియు ఇంటి అలంకరణ సామగ్రికూడా ఉన్నాయి. 'ఎ మీనింగ్ ఫుల్ గిఫ్ట్' అనే పేరుతో విక్రయించబడే ఈ ఉత్పాదనలు దృష్టి సమస్యలున్న వ్యక్తులకు జీవనాధారాన్ని కల్పించి, వారు ఒక నాణ్యమైన జీవితం గడపడంలో సహాయపడుతుంది.

జీవనాధార నైపుణ్య అభివృద్ధి కార్యక్రమానికి మద్దతుగా సంస్థ **2021 జనవరి 2వ** తేదీన **సాయంత్రం 6:00 నుంచి 8:00** వరకూ **'ఆర్టిస్ట్స్ యునైటెడ్'** అనే ఒక వర్చువల్ ప్రత్యక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నది. లక్ష్య సంబంధిత నిధుల సేకరణ కార్యక్రమం తమ కలలను సాకారం చేసుకోవడంలో తమ వైకల్యాలు అడ్డుకానివ్వని పదిమంది అత్యంత ప్రతిభావంతులైన కళాకారులను సమర్పిస్తున్నది. ఇది ఒక బహిరంగ కార్యక్రమం, ఫేస్ బుక్ లో ప్రత్యక్షంగా నిర్వహించబడుతుంది. కళాకారుల ప్రదర్శన చూసి, వారిని ప్రోత్సహించడానికి తమ సమయం వెచ్చించి; కార్యక్రమానికి ఉదారంగా విరాళాలు ఇవ్వడంద్వారా మద్దతును ఇవ్వమని ప్రజలను అభ్యర్థిస్తున్నాము," అన్నారు డా బ్యూలా క్రిస్టీ.

కార్యక్రమం గురించి మరింత సమాచారానికి: https://artistsunited.lvpei.org/

స్వచ్ఛందంగా పనిచేయడానికి సంప్రదించండి: 040-68102841/2842; rehabhelpline@lvpei.org

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చ్ ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 19 ద్వితీయశ్రేణి కేంద్రాలు; 5 పట్టణ నగర మరియు 200 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా బ్యూలా క్రిస్టీ
హెడ్ – ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్
ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ
మొబైల్: +91 98854 47208
ఈమెయిల్: beula@lvpei.org
వెబ్ సైట్: www.lvpei.org